


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం। 19 జనవరి 2026

పేజీలు 8

# ఆదోనిలో రాజకీయ నిరుద్యోగం..


మున్సిపల్ కార్యాలయం

నవ్విపోదురు గాక మాకు ఎందుకులే అన్న చందంగా మారింది. ఆదోని రాజకీయం ఆదోనిలో అధికార ప్రతిపక్షం ఒక్కటయింది. నిరుద్యోగ యువతను దోచుకొంది. ఉద్యోగాల పేరుతో 52మందితో ఒక్కొక్కరు నుంచి దాదాపు రూ.3లక్షలు వసూలు చేసింది. పాపం తలో పిడికెడు అన్న విధంగా డబ్బును వాటాల రూపంలో పంచుకొంది. రాష్ట్రంలో వైసీపీని నామరూపాలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం శ్రమిస్తుంటే మరోవైపు ఆదోనిలో మాత్రం ఆ కూటమినుంచి గెలిచిన ఓ ప్రజా ప్రతినిధి నిస్సిగ్గుగా డబ్బుల కోసం వైసీపీతో జత కట్టడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది.

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోనిలో రోత రాజకీయం నడుస్తోంది. నిరుద్యోగులు కష్టార్జితాన్ని పంచుకోవడానికి వైసీపీ, బిజెపి ఒకటయ్యింది. పురపాలక సంఘంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల కోసం వసూళ్ల పర్వం మొదలైంది. 52మందికి గాను ఒక్కొక్కరి నుంచి రూ.3లక్షల చొప్పున వైసీపీ పురపాలక నాయకత్వం వసూలు చేసింది. అందులో అధికార ప్రజాప్రతినిధికి అర్ధభాగం వాటాగా పంచింది. మిగతా 2లో

- బీజేపీ కపటనాటకం..
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- 52 మందితో వసూళ్ల పర్వం
- సగంవాటాను ప్రజాప్రతినిధికి పంచిన ప్రతిపక్షం
- మాట వినని కమీషనర్ కృష్ణను బదిలీ చేయించే ప్రయత్నం
- పార్టీ కౌన్సిలర్ల తీరు పై ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే సాయి
- లబోదిబోమంటున్న నిరుద్యోగులు


మున్సిపల్ సమావేశానికి గైర్హాజరైన వైసీపీ కౌన్సిలర్లు,కౌన్సిల్‌హాల్‌లో ఖాళీగా ఉన్న కుర్చీలు

# రమణీయం..పుష్పోత్సవం

- అశ్వవాహనంపై విహరించిన ఆదిదంపతులు
- శ్రీశైలంలో ముగిసిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**శ్రీశైల మహాక్షేత్రంలో ఈనెల12 నుంచి ప్రారంభమైన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను ఆలయ అలంకార మంపడంలోకి తోడ్కొని వచ్చి అశ్వ వాహనంపై అధిష్టింపజేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్లకు ఆలయ ఉత్సవం నిర్వహించారు. అశ్వ వాహనంపై విహరించిన స్వామి అమ్మవార్లను పలువురు భక్తులు దర్శించుకున్నారు. మిగతా 2లో


అశ్వవాహనం పై ఆశీనులైన స్వామి అమ్మవార్లు


స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ఎన్‌టిఆర్ ఆశయాలను నెరవేరుద్దాం

- ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు


2లో
ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న గుడిసె కృష్ణమ్మ, నాగేశ్వరరావు యాదవ్ తదితరులు

## తెలుగు వారి ఆత్మగౌరవం ఎన్‌టిఆర్

- రాష్ట్ర న్యాయ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి మిగతా 2లో


దివంగత ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి

## తెల్లబీరు..కిక్కెవేరప్పా..!

-కల్లు యువత జీవితాన్ని కిల్
-ధర తక్కువ..కిక్కెక్కువ
-కల్లు చుట్టూ యువత
-యువతా కల్లు మాయ నుండి మేలుకో..
-ఈతచెట్లు కరువు-కల్లు ఎలా?


కల్లు కుండ

2లో


మత్తునిచ్చే కల్లు సీసాలు


ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గందరగోళం

# ట్రాఫిక్ లైట్లతో పరేషాన్

- టైం దాటినా మారని సిగ్నల్స్
- ట్రాఫిక్ లైన్లతో వాహన చోదకుల అవస్థలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించాల్సిన సిగ్నల్స్ అయోమయానికి గురి చేస్తున్నాయి. ఒకసారి వెలుగుతూ మరోసారి ఆగిపోతూ వాహనచోదకుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. సిగ్నల్స్ పడుతుందో లేదో తెలియక వాహనదారులు తికమకపడుతున్నారు. కొన్నిచోట్ల సిగ్నల్స్ పడగానే కౌంట్‌డౌన్ నిలిచిపోతోంది. గ్రీన్ సిగ్నల్ ఎప్పుడు వస్తుందో తెలియక ఇంజన్ ఆఫ్ చేయాలో అలాగే ఉంచాలో అర్థం కాక వాహనదారులు సతమతమవుతున్నారు. రోజు ఆఫీసుకు వెళ్లే సమయంలో సిగ్నల్స్ పని చేయకపోవడం వల్ల చాలా సమయం వృధా అవుతుందని, పోలీసులు లేని చోట పరిస్థితి మరింత ఘోరంగా ఉంటుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరు ఎప్పుడు ఎటువైపు వెళతారో మిగతా 2లో


ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గందరగోళం

# ఆదోనిలో రాజకీయ నిరుద్యోగం..

(మొదటి పేజీ తరువాయి)


ఆదోని మున్సిపల్ కమీషనర్ కృష్ణ

ఉద్యోగ నియామకాల విషయంలో కమీషనర్ కృష్ణుడి వల్ల కాక రేగింది. వైసీపీ శ్రేణుల మాటను కమీషనర్ అంగీకరించకపోవడంతో ఓ ప్రజాప్రతినిధికి వాటా ఇవ్వాల్సి వచ్చింది. బిజెపి, వైసీపీ ఒక్కటైనా కూడా కమీషనర్ మొండి తనం ముందు వారి పప్పులు ఏం ఉండకలేదు. మరోవైపు నిరుద్యోగుల నుంచి ఉద్యోగాల కోసం ఒత్తిడి పెరిగింది. తమ మాట వినని కమీషనర్ కృష్ణను బదిలీ చేయించి గుంతకల్ కమీషనర్‌ను ఆదోనికి తీసుకురావాలని వైసీపీ, బిజెపి నాయకత్వం అనంతకు మకాం మార్చింది. ఉన్నతాధికారులపై ఒత్తిడి పెంచింది. ఏలాగైనా నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన కోటిన్నర రూపాయలను కొట్టేసేందుకు బేరసారాలు మొదలు పెట్టారు.

**సిగ్గు ... సిగ్గు ఇలా చేయకండి : వైసీపీ నేతలపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి :** ఆదోని పురపాలక సంఘంలో ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగాల కోసం వైసీపీ నాయకత్వం ఆడిన నాటకాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడినట్లు సమాచారం. ఇంతకన్నా హీనమైన పనులు ఎ వరు చేసినా ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన డబ్బును తిరిగి వారికి అందేలా చేయాలని, లేనిపక్షంలో పార్టీ నుంచి క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రతిపక్షంగా ప్రజల సమస్యలపై పోరాటం చేసి ప్రజలకు అండగా నిలవాల్సిన వైసీపీ పార్టీ నాయకులు కొందరు తనకు తెలియకుండా ఇలాంటి చర్యలకు పాల్పడడం క్షమించరని నేరమన్నారు. అధికార పక్షం చేసే తప్పులను ఎత్తి చూపాల్సిన ప్రతిపక్ష నేతలు డబ్బు కోసం వారితో కుమ్మక్కై కావడం సరైంది కౌన్సిలర్లను హెచ్చరించినట్లు వినికిడి.

# ట్రాఫిక్ లైట్లతో పరేషాన్

(మొదటి పేజీ తరువాయి)

భయం భయంగా రోడ్డు దాటాల్సి వస్తోందని వాపోతున్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయంలో ఒక్కసారిగా లైట్లు ఆగిపోవడంతో కూడళ్లలోని వాహనాలు ఒక్కసారిగా అటు, ఇటు వెళ్లడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. దీనివల్ల చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వాతావరణంలో మార్పులు, సాంకేతిక లోపాల వల్ల సిగ్నల్ వ్యవస్థ సరిగా పనిచేయడం లేదు. కర్నూలు నగరంలోని ప్రధాన కూడళ్లు అయిన బళ్లారి చౌరస్తా, రాజ్‌విహార్ సర్కిల్, బంగారుపేట, పాత బస్టాండ్, ఈద్గ, ఓల్డ్ కంట్రోల్ రూం, వెంకటరమణ కాలనీ, నంద్యాల చెక్‌పోస్టు, గాయత్రీ ఎస్టేట్, హాస్పిటల్, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. తరచూ సిగ్నల్స్ జంప్ కావడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాల వేగాన్ని అంచనా వేయలేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, చిరువ్యాపారస్తులు, ఉద్యోగులు ఇంటికి వెళ్లే సమయాల్లో సమస్య మరింతగా ఉంటుందని, పోలీసులు లేని చోట పరిస్థితులు మరింత దారుణంగా ఉంటుంది. కర్నూలు నగరం శరవేగంగా విస్తరిస్తున్నప్పటికీ అందుకు తగినట్లుగా ట్రాఫిక్ మౌలిక సదుపాయలు మెరుగు పడడం లేదనే విమర్శలు ఉన్నాయి. స్మార్ట్ సిటీ నిధులతో ట్రాఫిక్ వ్యవస్థను ఆధునీకరిస్తామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పు కనిపించడం లేదని నగరవాసులు మండిపడుతున్నారు. మున్సిపల్, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి సిగ్నల్ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఏఐ సాంకేతికత ఉపయోగం ఎప్పుడో..? :** ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికతతో ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహించడం వల్ల చాలా ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంది. దీనివల్ల నగరంలో ట్రాఫిక్ సమస్యలకు ఆధునిక పరిష్కారాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిగ్నల్స్ ముందుగా నిర్ణయించిన సమయం ప్రకారం పనిచేస్తాయి. ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తే కెమెరాల ద్వారా ఏ వైపు ఎక్కువ వాహనాలు ఉన్నాయో గమనించి ఆ దిశగా ఆటోమేటిక్‌గా గ్రీన్ లైట్ సమయాన్ని పెంచుతాయి. వాహనాల రద్దీని బట్టి సిగ్నల్స్ మారుతూ ఉండడం వలన జంక్షన్‌ల వద్ద అనవసరంగా వేచి ఉండాల్సిన అవసరం చాలా వరకు తగ్గుతుంది. దీనివల్ల ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది. అంబులెన్స్, ఫైరింజన్, విఐపిల వంటి అత్యవసర వాహనాలు వస్తున్నప్పుడు ఏఐ సిగ్నల్స్ వాటిని గుర్తించి వెంటనే గ్రీన్ సిగ్నల్ వచ్చేలా చేసే అవకాశం ఉంది. మరోవైపు నిబంధనల ఉల్లంఘనను గుర్తిస్తుంది. ఏఐ కెమెరాలు హెల్మెట్ లేని వారికి, రాంగ్ రూట్‌లో వచ్చే వారిని, సిగ్నల్స్ జంప్ చేసే వారిని వెంటనే గుర్తించి ఆటోమేటిక్‌గా చలానాలు జారీ చేస్తాయి. భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ వచ్చి ట్రాఫిక్ సమస్యను పూర్తి నియంత్రించాలని ప్రజలు, వాహనదారులు కోరుకుంటున్నారు.

# ఇన్‌ఫెక్షియస్ డిసిజెస్‌పై రెండేళ్ల పిడిఎఫ్ కోర్స్ ప్రారంభం

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆద్వర్యంలో ఇన్‌ఫెక్షియస్ డిసిజెస్‌పై 2సం॥ల పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్ కోర్సును త్వరలో ప్రారంభించనున్నట్లు వైస్ చాన్సలర్ డా. పూలాల చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం మెడికల్ కాలేజీలో క్లినికల్ ఇన్‌ఫెక్షియస్ డిసిజెస్ సొసైటీ ఏపి చాప్టర్, జనరల్ మెడిసిన్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వైద్యుల సూచనలు లేకుండా యాంటీబయాటిక్స్ వినియోగం పెరుగుతుండడం ఆందోళనకరమని అన్నారు. ఇది యాంటిబయాటిక్ రెసిస్టెన్స్‌కు దారి తీసి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. హెల్త్ యూనివర్సిటీ పరిధిలో పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇందుకు రూ.50లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. జనవరి 12న యూనివర్సిటీ ఆద్వర్యంలో రీసెర్చ్ డే నిర్వహించినట్లు వెల్లడించారు. పి4 విధానం



మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ డా. చంద్రశేఖర్

ద్వారా మెడికల్ కాలేజీల అభివృద్ధికి అల్యూమినీ భాగస్వామ్యం పెంచాలని సూచించారు. ప్రతి మెడికల్ కాలేజీ అభివృద్ధికి, విద్యార్థుల క్రీడా సదుపాయాల కోసం రూ.10లక్షలు చొప్పున కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు, అధ్యాపకులు, వివిధ వైద్య కళాశాలలకు చెందిన జనరల్ మెడిసిన్ వైద్యులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలుక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉల్చాల రోడ్డులో ఉన్న ఇక్బాల్ బిఈడి కళాశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న బి కర్నల్ రాజు భార్య మీసాల దేవి భారతి(25) అనే మహిళ కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. తాలుక పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా గడివేముల మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన బి కర్నల్ రాజు అతని భార్య మీసాల దేవి భారతిలు ఇద్దరు మూతబడిన ఇక్బాల్ బిఈడి కళాశాలలో గత రెండేళ్లుగా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం ఇద్దరు గొడవ పడ్డ అనంతరం భర్త బయటకు వెళ్లిన తర్వాత బెడ్‌రూంలోకి వెళ్లి చీరతో ఉరి వేసుకుని మృతిచెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న తాలుక సిఐ తేజామూర్తి, ఎస్ఐ రామాంజనేయలు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మరణానికి గల కారణాలు తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.


మృతిచెందిన మీసాల దేవి భారతి

# రమణీయం..పుష్పోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

సంక్రాంతి పర్వదినం రోజున నూతన వధూవరులైన పార్వతీ, మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం,శయనోత్సవం, ఏకాంతసేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్లకు 20 రకాల పుష్పాలు, 11 రకాల ఫలాలు నివేదించారు. శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, దేవస్థాన అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ ఆశయాలను నెరవేరుద్దాం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నందమూరి తారక రామారావు ఆశయాలను నెరవేరుద్దాం..ఆయన బాటలో నడుద్దామని..తెదేపా నాయకులు అన్నారు. ఆదివారం నగరంలోని తెదేపా కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సోమిశెట్టి నవీన్ పోతురాజు, రవికుమార్, కెవి సుబ్బారెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సిఎం ఎన్‌టి రామారావు సినీ వినీలాకాశంలో ధృవతార, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు, తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. రూ.2లకు కిలో బియ్యం, సామాజిక భద్రతా పించన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితర సాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహానీయుడు మనకు ఆదర్శం అన్నారు. ఆయన వేసిన బాట మనందరికి అనుసరణీయమని కొనియాడారు.

# తెలుగువారి ఆత్మగౌరవం ఎన్‌టిఆర్

(మొదటి పేజీ తరువాయి)



పురస్కరించుకుని శ్రీనివాససెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ తెలుగువారికి ఒక గుర్తింపును ఆత్మగౌరవాన్ని అందించిన మహానీయుడు ఎన్టీఆర్ అని ఆయన సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాన్య మైనారిటీ బిడ్డకు రాజకీయాల్లో గుర్తింపునిచ్చి మంత్రిని చేసి ఈ స్థాయిలో నిలబెట్టిన మహానీయుడు ఎన్‌టిఆర్ అన్నారు. ఆయన పెట్టిన రాజకీయ భిక్ష వల్లే నేడు తాను ఈస్థాయిలో ఉన్నానన్నారు రూ.2కే కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతా వస్త్రాల వంటి పథకాలతో పేదవాడి ఆకలి తీర్చిన అపర దానకర్ణుడు అని కొనియాడారు. నేడు సీఎం చంద్రబాబు, నారా లోకేష్‌లు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ ఎన్‌టిఆర్ ఆశయాలను నెరవేరుస్తూ ఉన్నారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, పేద ప్రజలకు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, జిల్లెల్ల శ్రీరాములు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, డాక్టర్ రవికృష్ణ,గోస్పాడుమండల కన్వీనర్ తులసీశ్వర్‌రెడ్డి,పాల్గొన్నారు.

# తెల్లబీరు..కిక్కే వేరప్పా..!

**కోసిగి మేజర్ న్యూస్:** మద్యంలో బీరు ఇతర మద్యం బాటిళ్ళలో మద్యాన్ని తాగితే కిక్కు ఎక్కువగా వస్తుంది. కాని తెల్లబీరు(కల్లుసీసా) తాగితే ఆ కిక్కే వేరప్పా... అనే మత్తులో కోసిగి యువత మునిగి తేలుతుంది. బీర్లు, మద్యం బాటిళ్ళలో ఇచ్చే కిక్కుకంటే తెల్లబీరు(కల్లు) ఇచ్చే కిక్కేవేరయా.. అనే మత్తులో యువత కోసిగి వయా వందగల్లు వెళ్ళి కల్లుని ప్రేమగా తాగి తమ కిక్కును పొందుతున్నారు. వీటిలో ఎక్కువగా యువత దాదాపుగా బానిసై తమ జీవితాలను కిల్.. చేసుకుంటున్నారు. ప్రతిరోజు కోసిగి నుండి వందగల్లుకు యువత వాహనాలలో వెళ్ళి లీటర్లలో కల్లును ప్యాకెట్లలు, సీసా, కడువలు ఇలా ఇష్టం వచ్చినట్లు లీటర్లు-లీటర్లు తీసుకొని అక్కడక్కడ పొలాల్లో కూర్చొని కల్లును సేవిస్తున్నారు. మాములు మద్యాని కంటే కల్లు ఎక్కువ భారీ డిమాండ్ పెరిగింది. కొనుగోలు కూడా వేల లీటర్లలో కల్లుదుకాణదారులు అమ్ముకోవడం జరుగుతుంది. అయితే ఇప్పటి కాలంలో ఈతచెట్లు ఎక్కడా కనపించకున్నా.. కల్లు మాత్రం లీటర్లు-లీటరుల ఊరుతూనే ఉంది. ఈ కల్లు కూడా కృతిమమైన కల్లు ఊట.. లేక ఊతచెట్లు నుండి వచ్చే కల్లా..అని తెలియాల్సి ఉంది. ఒకవేళ ఈతచెట్లు ఉన్నా.. ఇంత పెద్దమొత్తంలో కల్లు రావడానికి అవకాశముందోలేదో కల్లుగీత కార్మికులకే తెలియాల్సి ఉంది. ఒక లీటరు 30రూ. నుండి 40రూపాయల వరకు ఉండడంతో ధర తక్కువ..కిక్కెక్కువ ఉంటుందని కల్లుని లీటర్లు-లీటర్లు తాగేస్తున్నారు. ఇలా ప్రతిరోజు యువత కల్లుచుట్టూ కల్లు ద్యాసలో ఉంటూ తమ జీవితాలను గుల్ల చేసుకుంటున్నారు. కల్లు తాగడం వల్ల రాబోయే రోజుల్లో అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాలు ఉన్నా.. కల్లు త్రాగడం మాత్రం మానేయడం లేదు. అలాగే చదువుకున్నవారు, ఉద్యోగస్తులు సైతం కల్లుకు బానిసవడంపై మండలంలో కల్లు సమస్య పెద్ద చర్చాంశనీయమైంది. ముఖ్యంగా సన్నగా ఉండి లావు కావడానికి కల్లుతాగితే ఎక్కువగా ఆకలై బాగాతిని బలంగా అవుతామనే అపోహ యువతలో ఆశలు ప్రేరేపిస్తున్నాయి. ఇప్పటికైనా ఓ యవతా.. కల్లు మాయ నుండి మేలుకోండి. లేకపోతే మీ జీవితాలు అందకారంలోకి వెళ్ళక తప్పదని డాక్టర్లు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. యువత మారకపోతే రాబోయే రోజుల్లో యేపరిణామాలు వేచ్చి చూడాల్సి ఉంది.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**గడివేముల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గడివేముల్లో ఆదివారం నాడు ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు ఆదివారం నాడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి మండలంలోని టిడిపి నాయకులు అందరూ ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదలకు కూడు గుడ్డ నినాదంతో పేద ప్రజలందరికీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అలాగే ఇంటి లేని నిరుపేదలకు ఇల్లు రైతులకు తెలుగంగ ఎస్ఆర్బిసి గోరుకల్ అలగనూరు రిజర్వాయర్ల వంటి తాగు సాగునీటి ప్రాజెక్టులను ఆయన శంకుస్థాపన చేసి రిజర్వాయర్లు పూర్తి చేశారని ఆయన అన్నారు తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి మాజీ జెడ్పిటిసి సీతారాంరెడ్డి గడివేముల సొసైటీ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి వొడ్డు లక్ష్మీదేవమ్మ కృష్ణ యాదవ్ భోగేశ్వరాలయ చైర్మన్ కంది శ్రీనివాసులు మూల పెద్దమ్మ టెంపుల్ చైర్మన్ రమణారెడ్డి మాజీ సర్పంచ్ జమాల్ బాషా పాణ్యం మార్కెట్ యార్డ్ మెంబర్ దుబ్బారమణారెడ్డి సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి మరియు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుడు నందమూరి తారకరామారావు

### ఎన్‌టిఆర్‌కు ఘనంగా నివాళి,రక్తదానం చేసిన 51 మంది అభిమానులు



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో ఎన్‌టిఆర్ 30 వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ నిర్వహించారు.కృష్ణగిరి గ్రామ హైస్కూల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే కె.యి శాంబాబు మండల టీడీపీ అధ్యక్షులు పి.దామోదర్‌నాయుడు,మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఎస్.కె.నబీసాహెబ్,మండల మాజీ టీడీపీ అధ్యక్షులు మర్రిశ్రీరాములు ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఘనంగా ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పించారు.అనంతరం 51 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతుగల్లు సాగునీటి సంఘం అధ్యక్షులు ఈ.సోమలింగన్నగౌడు,తొగ్రేచేడు గ్రామ నాయకులు వై.శివరాములు,ఇంకా పలు గ్రామాల సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు వెల్దుర్తి మండల నాయకులు పాల్గొన్నారు.

## కొమ్ము శిలువయ్య మృతి బాధాకరం – బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** కోవెలకుంట్ల పట్టణం స్వామినగర్‌కు చెందిన టీడీపీ బూత్ ఇంచార్జి కొమ్ము శిలువయ్య మృతి బాధాకరమని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. కొమ్ము శిలువయ్య గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బి.సి రాజారెడ్డి శిలువయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మనోహర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మురళీ, కుళాయి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శిలువయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

## స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు రిడ్జ్ పాఠశాల విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** లక్ష్మీపురంలోని రిడ్జ్ పాఠశాల విద్యార్థి ఎన్ఎస్ఎం జ్ఞాన దత్త ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు శిఖర్, రాజస్థాన్‌లో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి అండర్–14క్రికెట్ బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పాఠశాల సిఈఓ గోపినాథ్, కోసిఈఓ సౌమ్య గోపినాథ్‌లు తెలిపారు. ఆదివారం జరిగిన అభినందనసభలో వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం వల్లే ఇలాంటి జాతీయ స్థాయి విజయాలు సాధ్యమవుతున్నాయన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి ఉత్తమ ప్రదర్శన చేసి పాఠశాల, జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థి ప్రతిభకు కారకులైన క్రికెట్ కోచ్ ప్రేమ్ సింగ్‌ను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్ కమల్, హెచ్ఓడి నాగేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కారు--బైక్ ఢీ ..ఇద్దరికీ గాయాలు

**పాములపాడు, మేజర్ న్యూస్:** మేజర్ న్యూస్ మండలంలోని ఎర్రగుడూరు గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కారు, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.ఆదివారం రాత్రి శ్రీశైలం నుంచి కర్నూలు వైపు వెళ్తున్న కారు, ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న ఏసన్న, రంగన్నలకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఎస్ఐ తిరుపాలు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బ్రాహ్మణకొట్టుకూరు జట్టు





**పాములపాడు,మేజర్ న్యూస్:** పాములపాడు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన పాములపాడు ప్రీమియర్ ఓపెన్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. తొమ్మిది రోజులపాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 52జట్లుపాల్గొనగా,బ్రాహ్మణకొట్టుకూరుజట్టువిజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.30,000 నగదు మరియు షీల్డ్‌ను బ్రాహ్మణ కొట్టుకూరు జట్టు అందుకోగా, రెండో బహుమతి రూ.20,000ను జక్కువ స్పేర్ జట్టు, మూడో బహుమతి రూ.10,000ను పారుమంచాల జట్టు, నాలుగో బహుమతి రూ. 5,000ను పాములపాడు జట్టు గెలుచుకున్నాయి.విజేతలకు నగదు బహుమతులు మరియు షీల్డ్‌లను ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సై తిరుపాలు, రిటైర్డ్ గ్రూప్–1 అధికారి డాక్టర్ వెంకటస్వామి, రిటైర్డ్ పీటీ శివలక్ష్మి రెడ్డి, వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, డాక్టర్ రాజు రామచంద్రుడు, లింగారెడ్డి తదితరులు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించిన ముఖ్య అతిథులు, వచ్చే సంక్రాంతికి లక్ష రూపాయల బహుమతితో మరింత భారీ స్థాయిలో టోర్నమెంట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. టోర్నమెంట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టెలికాం జిల్లా ఆర్గనైజర్ సభ్యుడు రమేష్, పీటీ సాయి కృష్ణ, దక్షిణామూర్తి, మల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మిడుతూరు మేజర్ న్యూస్:** టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని అది వారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని జూనియర్ ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ ఎం. బాషా వైస్ ప్రెసిడెంట్ బుజ్జి జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు 9 సంవత్సరాల నుండి కళ్లను కోల్పోయి ఇబ్బందులు పడుతున్న వెంకటేష్ అనే వ్యక్తికి 20000 ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు అనంతరం మిడుతూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించారు. 1947 లో 'మనదేశం'తో ప్రారంభించి 1982 వరకు సుమారు 292 సినిమాల్లో నటించారు. పౌరాణిక పాత్రధారణలో ఎనలేని నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 29-3-1982న 'తెలుగుదేశం' పార్టీని స్థాపించి, తొమ్మిది నెలల కాలంలోనే (1983 మార్చి 9న) తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరు తెలుగువారికి చేసిన సేవలకు గుర్తింపుగా నవంబర్ 1న 'తెలుగు ఆత్మగౌరవ దినోత్సవం'గా జరపాలని ఆంధ్రప్రదేశ్ "ప్రభుత్వం నిర్ణయించింది. వీరి పేరుతో 5 లక్షల నగదు బహుమతితో ఒక స్మారక అవార్డును కూడా ప్రధానం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో బుజ్జి మధు ఇమ్రాన్ జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఖ్యాతిని ఢిల్లీలో నిలబెట్టిన వ్యక్తి తారక రామారావు



పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** యుగపురుషుడు,తెలుగు ప్రజల ఆరాధ్య దైవం,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ గారి సేవలు చిరస్మరణీయమని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాష,రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ముల్లా అజీం లు పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఎన్టీఆర్ వర్ధింతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడి తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసిన మహానేత ఎన్‌టిఆర్ అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సల్లనాగరాజు యాదవ్ మౌళాలి,కొలిమి షరీఫ్,గుత్తి నరసింహులు,హనీఫ్,జెట్టి నాగరాజు,దాదాబీడీ మహబూబ్ భాష,జల్సా గౌస్,యుద్దాని,టైలర్ ఖాదర్,నాగూర్,రాజేంధ్ర,రమేష్, జెట్టిసురేష్, కుమార్,ప్రసాద్,అబ్దుల్లా,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ



కేక్ కట్ చేస్తున్న టంగుటూరి శీనయ్య

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆదివారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పాలు, బ్రెడ్లు , పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రూ.12వేల రూపాయలు విలువ చేసే ఫ్యాన్లను టంగుటూరి శీనయ్య ఆసుపత్రికి అందజేశారు. కూరగాయల శేఖర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం 20 కుర్జీలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, కూరగాయల శేఖర్, కోడినాగేష్‌బాబు, టీచర్ నాగరాజు, ప్రతాప్, యాగంటి ఆలయ ఛైర్మెన్ బండి మౌళీశ్వర రెడ్డి, లాయర్ నాగేంద్ర రెడ్డి, శరత్‌బాబు, శ్రీనివాస రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, ఖాదర్ మరిఉయ రాంబాబు, హర్ష, సంఘం హోటల్ హైదర్, బత్తుల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్‌టిఆర్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచం గుర్తించేటట్లు చేసిన యుగ పురుషుడు ఎన్‌టి రామారావు అని టిడిపి నాయకులు కొనియాడారు. ఆదివారం మండల కేంద్రమైన ఓర్వకల్లులో టిడిపి మండల కన్వినర్ దుగ్గపాటి నాగిరెడ్డి ఆద్వర్యంలో మండలంలోని నాయకులతో కలిసి ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగముని, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్‌టిఆర్ రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా అహర్నిషలు శ్రమించిన గొప్ప నేత అన్నారు. ఆంధ్రుల అన్నగా పిలవబడే ఎన్‌టిఆర్‌ను తెలుగు తమ్ముళ్లు స్మరించుకున్నారు. అంతకుముందు ఎన్‌టిఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమలలో పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు విజయుడు, సొసైటీ చైర్మన్లు నాగేశ్వర్ రెడ్డి, సుధాకరయ్య, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, జీకె అల్లా బాబు, చంద్ర పెద్ద స్వామి, కాజామియ్యా, హుస్సేన్ సర్కార్, శంషుద్దీన్, శ్రీపతి బుజ్జప్ప, కానాల భూపాల్ రెడ్డి, పెద్ద గిడ్డయ్య పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్.టి.ఆర్


ఎన్.టి.ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్.టి.ఆర్ అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సోదరుడు బి.సి రామనాథ రెడ్డి అన్నారు. ఆదివారంనాడు నందమూరి తారకరాముడి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సంక్షేమ పథకాలను చేరువ చేసి వారి పురోగతికి పాటుపడిన గొప్ప వ్యక్తి ఎన్.టి.ఆర్ అని తెలుగువారి అస్థిత్వానికి వారు ప్రతీక అన్నారు. భౌతికంగా మన మధ్య లేనప్పటికీ తెలుగుజాతి ఉన్నంత కాలం ప్రజల మనస్సుల్లో శాస్వతంగా ఉంటారన్నారు.

**లెజండ్రి బ్లడ్ డొనేషన్ క్యాంపు** : మహనీయుడు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా లెజండ్రీ బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహించారు. ఆదపలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడి గొప్పతనం రక్తదానానికే ఉందన్నారు. మనం చేసే రక్తదానం ఎందరికో ప్రాణాలు నిలుపుతుందన్నారు. రక్తదానం సామాజిక బాధ్యతగా తీసుకొని రక్తం అందించడానికి యువకులు ముందుకు రావాలన్నారు. రక్తదానం ద్వార ఆరోగ్యంగా ఉండటంతోపాటు మరోకరి జీవితాన్ని నిలబెట్టామని ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

# ప్రతి టిడిపి సైనికుడు ఎన్టిఆర్ ఆశయాలకు కట్టుబడి ఉందాం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**


ఎన్టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** ప్రతి తెలుగుదేశం పార్టీ సైనికుడు కీశే.నందమూరి తారకరామరావు ఆశయాలకు కట్టుబడి ఉందామని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. కీశే.నందమూరి తారకరామరావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం తారకరామ నగర్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోట్ల, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా చాటిచెప్పిన మహానుభావుడన్నారు. రాజకీయాల్లో విలువలకు, సంక్షేమ పాలనకు నాంది పలికిన మహానేత ఎన్‌టిఆర్ అన్నారు. కావున ఆయన చూపిన ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించడమే తమ కర్తవ్యమని, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రులు గర్వించే నేత నందమూరి తారక రామారావు

**–ఘనంగా 30వ ఎన్టీఆర్ వర్ధంతి**


నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రులు గర్వించే స్థాయిలో అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువైన ఏకైక నేత నందమూరి తారక రామారావు అని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అన్నారు. ఆదివారం నందమూరి తారక రామారవు 30వ వర్ధంతిని పురస్కరించుకొని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గౌడు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి భారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద యువత రక్తదానం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని అన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను దోచుకొని పార్టీని బలపరిచిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. పేదల కష్టాలను తెలుసుకొని రూ.2కే బియ్యాన్ని అందించడంతో పాటు తెలుగు గంగను నిర్మించి వేల ఎకరాలకు బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు సుపరిపాలన అందించారని అన్నారు. అలాంటి మహానేతను స్మరించుకోవాల్సిన బాధ్యత తెలుగువారి ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణాపురంలో పూజలు అందుకున్న అహోబిలేశుడు





**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పారువేట ఉత్సవాలలో భాగంగా ఆర్. కృష్ణాపురం గ్రామానికి చేరుకున్న అహోబిలేసుని ఉత్సవ పల్లకి కి గ్రామస్తులు పూజలు నిర్వహించారు. బాచేపల్లె మజార గ్రామమైన కొండం పల్లె గ్రామంలో పూజలు అందుకున్న అహోబిలేసుని పల్లకి ఆర్. కృష్ణాపురం చేరుకోగానే గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఉత్సవ పల్లకి గ్రామంలోని తెలుపులపై ఆసీనులై భక్తుల నుండి విశేషంగా పూజలు అందుకుంది. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**– టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు**


ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు తిక్కారెడ్డి

**మంత్రాలయం టౌన్, మేజర్ న్యూస్ :** కారణజన్ముడు, యుగ పురుషుడు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ అని జిల్లా మాజీ అధ్యక్షుడు తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను పార్లమెంట్ జిల్లా మాజీ అద్యక్షుడు తిక్కారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిలు ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని తెదేపా మండల అధ్యక్షుడు పన్నాగ వెంకటేష్ స్వామి స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ, అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. రాజకీయ కురుక్షేత్రంలో ఆజేయుడైన అన్న ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంతా ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికి ప్రాతః స్మరణీయుడు కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రత, పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థాపిక స్వపరిపాలన, ఆడ బిడ్డలకు ఆస్తిలో హక్కు రాయలసీమ సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితర సాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఉమ్మడి రాష్ట్రాల్లో ఎవరైనా ఉన్నారంటే ఒక నందమూరి తారక రామారావు మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి ప్యాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు పన్నాగ వెంకటేష్ స్వామి, నియోజకవర్గ బీసీసెల్ అద్యక్షుడు మాధవరం అమర్నాథ్‌రెడ్డి, సెక్రటరీ నరసింహా, సూగూరు మాజీ సర్పంచ్ కురువ ఈరన్న, హనుమంతు, యేబు, కురువ ఈరన్న, చిన్న భీమా, రామకృష్ణ, పాఠశాల చైర్మన్ గురురాజా, మాజీ ఎంపిటీసీ ఈరన్న, గనేకంటి ఆంజనేయులు, హనుమంతు, తిక్కస్వామి గౌడ్, రవి, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.టి.ఆర్ 30వ వర్ధంతి వేడుకలు


ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సంజామలమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశా నుసారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యాక్రమానికి సంజామల మండలం నొస్సం గ్రామం నుండి కూటమి తెలుగుదేశం పార్టీ నాయకులు గాధంశెట్టి వెంకటేశ్వర్లు, గాథంశెట్టి లక్ష్మీ నారాయణ, మధుసూదన్ రెడ్డి, కృపాకర్ మరియు జనసేన చంద్రశేఖర్ రాయల్ మరియు 35మంది కార్యకర్తలు రక్తదానం చేయుటకు బయలుదేరారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్


ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీరామారావు అని ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ పట్టణ అధ్యక్షులు సీంగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల కోసం నందమూరి తారకరామారావు ఎంతో కృషి చేశాడని కొనియాడారు.

# ఘనంగా నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు



ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నేత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమమును కొలిమిగుండ్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం మూలే రామేశ్వర రెడ్డి, నంద్యాల రామేశ్వర రెడ్డి, వి.ఆర్ లక్ష్మిరెడ్డిసంయుక్త ఆధ్వర్యంలో మండలంలో ఉన్న పార్టీ కార్యకర్తలందరూ హాజరై ఆ మహానేతకు నివాళులర్పించడమైనది. తెలుగుజాతి కోసం రైతన్నల కోసం మహిళల కోసం, ముస్లీం మైనార్టీల కోసం ఆ మహానుభావుడు చేసిన సేవల్ని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 13నెలల కాలంలోనే అలనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేసి గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని పెపొందించి నిరంకుశత్వ పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీని అధికారం నుండి కూలదోసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత కలిగిన స్ఫురద్రూపి తెలుగుజాతి ఈ ప్రపంచంలో ఉన్నంతకాలము ఆ హామనీయుని సేవల్ని గుర్తించుకుంటారని వక్తలు కొనియాడారు.

# శ్రీశైల మల్లన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి హరహర నాథ శర్మ కుటుంబ సమేతంగా ఆదివారం శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు.దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా ఆలయ ఈవో శ్రీనివాసరావు శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు,జ్ఞాపికతో సత్కరించారు.



# వానరంకు అంత్యక్రియలు చేసిన కంబదహాలు వాసులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

సమాజంలో మనిషికి మనవత్వానికి నిలువ నిలువ నిడలేని ఈరోజుల్లో మనవత్వం ఎక్కడో ఒక్కచోట కనబర్చుకుంటుంది. ఇలాంటి ఘటన ఆదివారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరలోకి వెళ్ళితే ప్రమాదవశత్తు మృతి చెందిన వానరంకు గ్రామస్తులు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి వాహనంపై వానరం ఉంచి పూలదండలు వేసి గ్రామమంతా తిరిగి అనంతరం వానర మృత దేహాన్ని భూస్థాపితం కార్యక్రమం నిర్వహించి దేవునిపై భక్తిని చాటుకున్నారు.

# మహనీయుడు ఎన్‌టీఆర్..

**ఏపి ఎస్ఎస్‌డిసిఎల్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**



నివాళులర్పిస్తున్న మన్నె సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** తెలుగు జాతికి కీర్తి కిరీటం, ఆంధ్ర రాజకీయాలలో పెను సంచలనం, పేదోడి గుండెల్లో దైవం, నిలువెత్తు నాయకత్వానికి నిదర్శనం కీశే. నందమూరి తారకరామరావు అని ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. కీశే. ఎన్‌టిఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ఎంఎస్ఆర్ కార్యాలయం నందు మన్నె సుబ్బారెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్‌ఈ.రాఘవేంద్ర, సీని యర్ టిడిపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, నాయకులు చక్రపాణిగౌడ్, సిటికేబుల్ కిరణ్, వై.హనుమంతరెడ్డి, ఉంగరానిగుండ్ల మద్దయ్య, బోయ వీరాంజి, కొచ్చెర్వు మహేశ్వరరెడ్డి, ఎర్రిస్వామి, తిమ్మాపురం సుధాకర్‌నాయుడు, శేఖర్‌గౌడ్, సీసంగుంతల బబ్లూయాదవ్, పార్థసారధిరెడ్డి(పార్థు), మురళీ, వడ్డె శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఎప్పటికీ సజీవమే

**-కోడుమూరు మండల టిడిపి కన్వీనర్**



**కోడుమూరుమేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని టిడిపి ఆఫీసు నందు నందమూరి తారక రామారావు గారి 30 వ వర్ధంతి సందర్భంగా కోడుమూరు టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కోడుమూరు మండలం కన్వీనర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు మహా నాయకుడు అని కొనియాడారు. ఎన్టీఆర్ టిడిపి పార్టీని స్థాపించి జాతీయ పార్టీగా తీర్చిదిద్ది ప్రపంచ నలుమూలలకు తెలుగు వారి ఖ్యాతిని వ్యాపింప చేశారని, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ టీడీపీ పార్టీ స్థాపించి బడుగు, బలహీన వర్గాల కోసం, పేదవాని సంక్షేమం కొరకు ఆలోచించేది ఒక్క ఎన్టీఆర్ మాత్రమే అని అన్నారు. గోపాల్ నాయుడు మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని ప్రపంచ నలుమూలలకు వ్యాపింప చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. మాల మునిస్వామి మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత నందమూరి తారక రామారావు కి దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బడేసా గౌడ్, ఎంపీటీసీ నారాయణ, మల్లేష్, మధు, సురేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీ పాల్గొని నివాళులర్పించారు.

## రాయలసీమను సస్యశ్యామలం చేసిన ఎన్‌టీఆర్ చిరస్మరనీయుడు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ రిజర్వాయర్ స్థూపం వద్దనున్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, తెదేపా సీనియర్ నాయకులు అమీర్ హంజా, టీడీపీ నాయకులు హిదాయత్ అలీఖాన్‌లు మాట్లాడుతూ అటు సినీ రంగంలో ఇటు రాజకీయ రంగంలో మహోన్నత శక్తిగా నిలబడి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. వెలుగోడు పట్టణంలో రిజర్వాయర్ నిర్మించడం వల్ల ఎన్నో వేల ఎకరాలు సాగు అవుతున్నాయని అలాగే ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. సామాన్యులకు సైతం రాజకీయ అక్షరాలు నేర్పి సమాజంలో అందరు సమానమే అన్న ఒరవడికి శ్రీకారం చుట్టి పార్టీ స్థాపించి తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి అప్పటి వరకు ఉన్న రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడు కడుపు నిండా భోజనం చేయాలనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఢిల్లీ రాజకీయాలను సైతం కంపించేలా చేసి దేశం నలుమూలల తెలుగు వారి పేరు వినిపించేలా చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసార్ వజీర్, మండ్ల శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రజి, ఇంతియాజ్, సయ్యద్, శ్రీను, రమణ, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

# రాజకీయ చరిత్రకారుడు దివంగతనేత డా,,ఎన్టీఆర్

**-టీడీపీ మండల కన్వినర్ చంద్రశేఖర్**
**-మండలంలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు**
**-హాజరైన టీడీపీ,జనసేన కార్యకర్తలు**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** బిసిలకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ మండల కన్వినర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మహిళలకుఆర్టీసీలో ఉద్యోగఉద్యోగ అవకాశాలు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని చిన్న తిమ్మప్ప పేర్కొన్నారు. తెలుగు వారికీ రాజకీయ వివక్ష చూపిన నాటి పాలకులకు తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతికాలంలో అధికారం చేపట్టి ఢిల్లీ పెద్దల మెడలు వంచిన నాయకుడు ఎన్టీఆర్ అని బెళగల్ ఎంపీటీసీ ఈరన్న గౌడ్ పేర్కొన్నారు. సామాన్యులకు రాజకీయ అవగాహన కల్పించి అవకాశాలు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని అమర్నాథ్ పేర్కొన్నారు. మొట్టమొదటిగా రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి బడుగు బలహీన వర్గాలకు అన్నదాతగా నిలిచిన సంక్షేమ ప్రదాత ఎన్టీఆర్ అని బీమన్న పేర్కొన్నారు. ప్రతి మారుమూల పల్లెలకు రాజకీయ చైతన్యం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని ధనుంజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల వ్యాప్త టీడీపీ నాయకులు, కార్యకర్తలు,జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**● దిగ్విజయం చేయాలని టీడీపీ పార్టీ యువ నాయకులు మారుతి నాయుడు పిలుపు**



మాట్లాడుతున్న యువనేత మారుతి నాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఈ నెల 23వ తేదీన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ యువ నాయకులు మారుతి నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారుతినాయుడు మాట్లాడుతూ నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా.. ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడుల సమక్షంలో ఆదోని పట్టణంలోని నిర్మల్ టాకీసు వద్ద 500మందితో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయంచేయాలని ఆదోని నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ శ్రేణులకు, నందమూరి అభిమానులకు మారుతి నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కాంక్షితుడు లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలో నారా లోకేశ్ భారీ కటౌట్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ఆదోని నియోజకవర్గంలోని ప్రభుత్వ హైస్కూళ్ళలోని పదవ తరగతికి చెందిన విద్యార్థులందరికీ ఉచితంగా పరీక్షా కిట్లను అందజేస్తున్నట్లు వెల్లడించారు. 48 ప్రభుత్వ హైస్కూళ్ళలోని దాదాపు 2984 మంది టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఉచిత పరీక్ష కిట్లను పంపిణీ చేస్తామని తెలిపారు.

# పార్టీలకతీతంగా ఇంటి పట్టాలు అందించాం

**– టీడీపీ నాయకులు చేకూరి నారాయణస్వామి, లింగూట్ల వెంకటనాయుడు**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** పార్టీలకతీతంగా ఇంటి పట్టాలను పంపిణీ చేశామని టీడీపీ నాయకులు డి.సి చైర్మెన్ లింగూట్ల వెంకటనాయుడు, టీడీపీ నాయకులు చేకూరి నారాయణస్వామి , గోపాల్ నాయుడు, రమణయ్య, క్రిష్ణారెడ్డి, రుద్రా రెడ్డిలు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని చాకరాజువేముల గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు సాక్షి దినపత్రికలో వచ్చిన అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని లబ్ధిదారుల నుండి ఎలాంటి డబ్బులు వసూలు చేయకుండా అర్హతే ప్రామాణికంగా పార్టీలకతీతంగా ఇంటి పట్టాలను మంజూరు చేసిన మాపై వైసీపీ నాయకులు బురద జల్లడం మానుకోవాలని వారు తెలిపారు. 2016లో భూమా అఖిలప్రియ మంత్రిగా ఉన్న సమయంలో తమ గ్రామంలోని పొలాన్ని నిరుపేద లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆ తరువాత కొన్ని అనివార్యకారణాల వల్ల మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పట్టాలు అన్ని అటకెక్కడం జరిగిందని మళ్లీ 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ తిరిగి ఆ పట్టాలను గతంలో ఎవరికైతే ఇచ్చామో తిరిగి వారికే పంచడం జరిగిందని ఇందులో వైసీపీ నాయకులు కూడా లబ్ధిదారులుగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు మద్దిలేటి రెడ్డి అనే వ్యక్తి స్థలం పొంది అక్కడ ఇళ్లు కూడా నిర్మించుకుంటున్నాడని ఆ విషయం వైసీపీ నాయకులకు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ఇంటి పట్టాల విషయంలో లబ్ధిదారుల నుంచి డబ్బులు స్వాహా చేశామంటూ అసత్య ప్రచారాలు తమ పత్రికలో కథనాలు రాయడంపట్ల వారు మండిపడ్డారు. గతంలో భూమి కొలతల విషయంలో వైసీపీ నాయకులే అక్రమాలకు పాల్పడ్డారని వారు దుయ్యబట్టారు. అలాగే గ్రామంలోని పాలకేంద్రాన్ని ఆక్రమించుకున్నారని అలాగే ఎండోమెంట్‌కు సంబంధించిన సత్రాన్ని ఆక్రమించుకొని రేషన్ సరఫరా బియ్యాన్ని అందులో వేస్తున్నారని ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందని వారు తెలిపారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామంలో 300బిల్డింగ్స్ రావడం జరిగింది కానీ అందులో 80 బిల్డింగ్స్ మాత్రమే పూర్తి చేసి మిగిలిన 220 హౌసింగ్ బిల్లులను వైసీపీ నాయకులు స్వాహా చేశారని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకొని గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోకుండా ఉండాలని వారన్నారు.

**ఎవరికి ఎలాంటి డబ్బులు చెల్లించలేదు – మహబూబ్ హుసేన్ :** ఇంటి స్థలానికి సంబంధించి నేను గ్రామ టీడీపీ నాయకులకు కానీ, ప్రభుత్వ అధికారులకు గానీ ఎలాంటి డబ్బులు చెల్లించలేదని నేను వైసీపీ కార్యకర్తనని చూడకుండా నాకు ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణానికి సహకరించారని ఆయన తెలిపారు. గ్రామ టీడీపీ నాయకులకు ఇంటి పట్టాలకు డబ్బులు ఇచ్చామనేది అవాస్తవమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి ఛైర్మెన్ లింగూట్ల వెంకటనాయుడు, టీడీపీ నాయకులు చేకూరి నారాయణస్వామి, గంగవరం క్రిష్ణా రెడ్డి, ఎందూరి గోపాల్‌నాయుడు, డీలర్ లింగూట్ల రమణయ్య, భూమా రుద్రా రెడ్డి, బూషిరెడ్డి భాస్కర్ రెడ్డి, మహేష్ , తిమ్మరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో 37వ రోడ్డు భద్రత వారోత్సవాలు

**ఆటో డ్రైవర్లకు అవగాహన**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

37వ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో ఆళ్లగడ్డ టౌన్ పోలీసులు మరియు నేషనల్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది కలిసిఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్, మరియు హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్ మాట్లాడుతూవాహనాలను వేగంగా నడపకూడదని,మద్యం తాగి డ్రైవింగ్ చేయకూడదని,ఆపోజిట్ మార్గంలో ప్రయాణించకూడదని,హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలనిఆటో డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఆళ్లగడ్డ పట్టణ ఎస్సై శ్రీనివాస్ గౌడ్,హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్,టౌన్ పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు



సూర్యనారాయణస్వామి

**అవుకు, మేజర్‌న్యూస్‌ః** నంద్యాల జిల్లా అవుకు మండలం శివవరం గ్రామంలో వెలిసిన శ్రీ సూర్యనారాయణస్వామి దేవాలయంలో ఈ నెల 25న జరగబోవు రథసప్తమి వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ వారు ఆదివారం తెలిపారు. ఈ దేవాలయం అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన దేవాలయం దీనిని దాదాపు 700 సంవత్సరాల క్రితం చాళుక్య రాజు అయిన చాళుక్య భీముడు దీనిని అండాకారంలో నిర్మించారు. పైన శిఖరం ఉసిరిక కాయను పోలి ఉండటం ఆనాటి శిల్ప కళా చాతుర్యాన్ని చాటుతోంది. అలాగే ఈ దేవాలయంలో ముఖ్యమైన విశేషం ఏటంటే ఎటువంటి వేసవి కాలంలోనైనా చల్లగా ఉండటం చెప్పవచ్చు. 24న శనివారం ఉదం సామూహిక అర్చన, ఆదిత్య హృదయ పారాయణం, విష్ణు సహస్త్రనామ స్తోత్రం, భగవద్గీత పారాయణం, సాయంత్రం 6గంటలకు అన్నామాచార్య కీర్తనలు, హరికథలు, భజనలు, ఉట్టికొట్టే కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 25న ఆదివారం వేకువజామున స్వామి వారికి పంచామృతాభిషేకము అర్చనల అనంతరం భక్తుల సందర్శనకు అనుమతిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి ఆశిస్సులు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ



గ్యాస్ కనెక్షన్‌ను అందిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు దామోదర్‌నాయుడు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః** ప్రధానావంత్రి నరేంద్రమోది ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పథకాలలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఒకటని ప్యాపిలి బీజేపి మండల అద్యక్షుడు కేబీ.దామోదర్‌నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లను ఆదివారం లబ్దిదారులకు మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామంలో పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా ఈ సంవత్సరం మండలానికి దాదాపు 200 గ్యాస్ కనెక్షన్‌లు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కావాల్సిన వారు స్థానిక ఏజెంట్ల ద్వారా మీ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, ఏజెంట్ల దగ్గర అప్లికేషన్ అందిస్తే మీకు గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## విజేత జట్టు సిద్దాపురం



బహుమతులు అందజేస్తున్న సిద్దాపురం గ్రామ పెద్దలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్**: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించి గెలుపు పొందిన వారికి బహుమతులు అందజేసినట్లు సిద్దాపురం టిడిపి నాయకురాలు రూతమ్మ, గ్రామ పెద్దలు యువత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలలోని వివిధ మండలాలకు చెందిన 30 జట్టు పాల్గొన్నాయన్నారు. ఐదు రోజుల పాటు హోరా హోరిగా సాగిన క్రికెట్ మెగా టోర్నమెంట్‌లో మొదటి విజేతగా సిద్దాపురం జట్టు నిలవగా, రెండవ స్థానంలో ముష్టపల్లి గ్రామానికి చెందిన యూత్ టీమ్, మూడవ స్థానంలో దుద్యాల గ్రామానికి చెందిన త్రిబుల్ ఆర్ టీమ్ కైవసం చేసుకున్నాయన్నారు. మొదటి స్థానంలో నిలిచి సిద్దాపురం జట్టుకు రూ. 30వేలను గ్రామ పెద్దలు, రెండవ స్థానంలో నిలిచిన ముష్టపల్లి యూత్ జట్టుకు రూ. 20 వేలను సిద్దాపురం యూత్, మూడవస్థానంలో నిలిచిన దుద్యాల జట్టుకు రూ. 10వేలను టిడిపి నాయకురాలు రూతమ్మ అందజేశారన్నారు. యువత క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపితే ఉజ్వల భవిషత్‌ను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు తారక్, దరగయ్య పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

◆ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల





లబ్ధిదారురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్‌ః** ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డోన్ ఎమ్మెల్యే జయ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.31,38,412ల చెక్కులను ఎమ్మెల్యే కోట్ల అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ గడిచిన 15 నెలల కాలంలో డోన్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పారు. ఈ కాలవ్యవధిలో డోన్ నియోజకవర్గానికి చెందిన మొత్తం 390 మంది లబ్దిదారులకు రూ.4,02,49,951 ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఆదివారం అమావాస్య సందర్భంగా
## విశేషంగా పూజలు



విశేష అలంకరణలో మల్లేశ్వరస్వామి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌ః** ఆదివారం అమావాస్య సందర్భంగా మండలంలోని ప్రసిద్ధ దేవాలయాల్లో, ఎల్లార్తి తాతల దర్గాలో భక్తులు విశేషంగా పూజలు చేయించారు.దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి అర్చకులు ఉదయాన్నే రుద్రాభిషేకం పూజలు, అమ్మవారికి కుంకుమ, బండారు అర్చన పూజలు నిర్వహించారు.స్వామి వారిని విశేషంగా అలంకరించారు.ఆదేవిధ ంగా స్థాని శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయంలో కూడా స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆకుల ఆలంకరణ చేశారు.ఎల్లార్తి గ్రామంలో కొలువైన హజరత్ శేక్షావలి,హజరత్ షాషావలితాతల దర్గాలో భక్తులు ప్రత్యేకంగా ఫాతేహల్ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక సాయిబన్నదాద దర్గాలో కూడా భక్తులు పూజలు చేశారు.షిరి సాయిబాబా మందిరంలో కూడా భక్తులు విశేషంగా పూజలు చేశారు.పూజల కోసం అధికంగా భక్తులు రావడంతో దేవాలయాల్లో,దర్గాలో భక్తుల సండి నెలకొంది.వచ్చిన భక్తులకు నిర్వహకులు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



విన్నర్ జట్టుకు ట్రోఫిని అందిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్‌ః** క్రిడలు మానసిక ఉల్లాసం ఆరోగ్యన్ని కలిగిస్తాయని టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవిందగౌడ్ అన్నారు.హెచ్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమైదానంలో ఫైనల్ మ్యాచ్ హోరా హోరాగా జరిగాయి.ఫైనల్‌లో గెలుపోందిన విన్నర్ హంటర్ లెవెన్ జట్టుకు రూ.10 వేలు టోఫ్రిని,రన్నర్ ఫ్రీడమ్‌ఫైటర్ జట్టుకు రూ.5 వేలు గోవిందగౌడ్,తనయులు యువనాయకుడు రాజేంద్రగౌడ్,భువనేశ్‌గౌడ్,లక్ష్మీనారాయణగౌడ్‌లు అందించారు.ఆదేవిధంగా విజేతలకు షీడ్‌లను టీడీపీ నాయకుడు బాగోడి రాము అందించారు.మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్‌ది సిరీష్ షీల్డ్‌లను తెలుగు యువత మండల ఆధ్యక్షుడు బకాడి వీరేశ్ అందించారు.కార్యక్రమంలో వీరన్నగౌడ,గిరి,వలి,మల్లయ్య,క్రిడా అభిమానులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో వెంకన్నబావి శుభ్రం



వెంగన్నబావిని శుభ్రం చేస్తున్న గ్రామస్తులు



ప్యాపిలి గ్రామ పెద్దలు, కొలిమిగుండ్ల సేవా బృందం సభ్యులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః** ప్యాపిలి గ్రామ వెలుపల గుత్తిరోడ్డులో గల వెలసిన కొప్పు అభయ ఆంజనేయస్వామి ఆలయం ముందర గల అతి పురాతనమైన వెంగన్నబావిని గ్రామస్తుల ఐక్యమత్యంతో కలిసి ఆదివారం శుభ్రం చేసుకున్నారు. ప్యాపిలి గ్రామ గ్రామపెద్దలు, కొలిమిగుండ్ల గ్రామస్తులు, వారి సేవా బృందం ఇచ్చిన పిలుపు మేరకు చెత్తచెదారంతో నిండిన వెంగన్నబావిని గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పరిశుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పురాతన బావులను పరిశుభ్రం చేసుకొని నేటి పరిస్థితులకు అనుగుణంగా నీటి కొరత నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చన్నారు. ఆనాడు మన పెద్దలు, రాజులు, పూర్వికులు పాదాచారులకు దాహం తీర్చడానికి, దేవుళ్ళకు అభిషేకాలు చేయడానికి బావులను తవ్వించారని, వాటిని కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకొని, చెత్తచెదారంతో నిండి ఎందుకూ పనికి రాని వాటిగా దర్శనమివ్వడం బాధాకరమన్నారు. కావున ఇప్పటి తరానికి పూరాతన బావులకు పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## వాల్మీకి నాయకుడు మృతి



మృతి చెందిన వాల్మీకి బండారు వెంకటరాముడు

**వెల్దుర్తి రూరల్, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తి మండల వాల్మీకి సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగి బండారు వాల్మీకి వెంకటరాముడు మృతి వాల్మీకి కులస్తుల ఐక్యతకు ఎనలేని కృషి చేసిన నాయకుడుకి ఆదివారం వెల్దుర్తి మండల రాజకీయ నాయకులు, వెల్దుర్తి మండల వాల్మీకి సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు నాగన్న మాట్లాడుతూ ఆయన ఆశయాలకు అనుగుణంగా వాల్మీకి కులస్తుల చైతన్యానికి పోరాటపటిమను అందరి నాయకులతో కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు.

## దళితులపై దాడులు అమానుషం




సమావేశంలో మాట్లాడుతున్న దస్తగిరి

బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌: దళితులపై దాడులు చేయడం అమానుషమని మాల సంఘాల జేఎసి రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి అన్నారు. ఆదివారంనాడు బనగానపల్లె పట్టణంలో మాలమహానాడు కార్యాలయంలో వారు మాట్లాడుతూ కర్నూలు పట్టణానికి చెందిన మాల పడాల సునీల్‌ను కులం పేరుతో దూషించి దాడి చేయడం దారుణమన్నారు. దాడి చేసిన వారిని పోలీసులు ఇంత వరకు అరెస్ట్ చేయకపోవడం సోచనీయమని పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో దళిత కులానికి చెందిన మందా సాల్మన్‌పై దాడి చేసి హత్య చేశారని ఆరోపించారు. దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని సునీల్‌పై దాడి చేసిన నాగరాజును తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అదృక్షుడు కొత్తపేట నరసింహుడు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## మధుబాబు కుటుంబానికి అండగా ఉంటాం



మధుబాబు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, మేజర్‌న్యూస్‌:** కోవెలకుంట్ల పట్టణానికి పల్లె మధుబాబు కుటుంబానికి అండగా ఉంటామని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. సర్వశిక్షా అభియాన్‌లో ఇంజనీర్‌గా పని చేస్తున్న మధుబాబు విధి నిర్వహణలో మానసిక వొత్తిడికి గురై మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బి.సి రాజారెడ్డి ఆదివారం మధుబాబు ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మనోహర్, మురళీ, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు ఎన్టీఆర్



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** సినీరంగంలోనూ రాజకీయ రంగంలోనూ ప్రజలకు సేవలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఎన్టీఆర్ ఉన్నారని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియోజక వర్గం కేంద్రమైన మంత్రాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి వేడుకలు టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని కొనియాడారు. అనంతరం మంత్రాలయంలోని అనాథ ఆశ్రమంలో టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాగమ్మ, మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, టీడీపీ టౌన్ ఇంచార్జ్ వరదరాజు, ఎంపిటీసీ మేకల వెంకటేష్, సొసైటీ డైరెక్టర్లు చాపల నాగేష్, డిసి తిమ్మన్న, లక్ష్మయ్య, నాయకులు చంద్ర, నరసింహులు, శివ, పొలే శివ, వీరేష్, అబ్రహం, రాగన్న, తదితరులు పాల్గొన్నారు.

**డోన్, మేజర్‌న్యూస్‌:** నందమూరి తారకరామరావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని జ్యోతి స్టూడియో నందు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినట్లు జ్యోతి స్టూడియో శీను, సామాజిక సేవకులు మహ్మద్‌రఫీ, సోమన్నగౌడ్, ఏఈ.నాగరాజు తదితరులు పేర్కొన్నారు.




నివాళులు అర్పిస్తున్న జ్యోతి శీను, సామాజిక సేవకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** తెలుగోడి సత్తాను నలుదిశలా చాటి, మన తెలుగోడి దెబ్బ అంటే ఎలా ఉంటుందో దేశ రాజకీయాలకు రుచిచూపించిన పేదలపక్షపాతి, మహనీయుడు కీశే.నందమూరి తారకరామరావు అని ప్యాపిలి తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు ఎన్‌టిఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మెట్టుపల్లె సుదర్శన్, నాయకులు ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు, మండల జనరల్ సెక్రటరీ నడిగడ్డ నాగేంద్ర, పట్టణ అధ్యక్షులు కొంగనపల్లె మధు, ప్రిన్సిపాల్ మధుకుమార్, చల్లా వీరాంజినేయులు, గొల్ల రామ్మోహన్‌యాదవ్, వార్డు మెంబర్ వెంకటేష్, ఎస్‌కె.వలి, బ్యాంక్ శీను, లక్ష్మీరంగారెడ్డి, ఆవుల రామకృష్ణ, చిన్న ఓబులేసు, పరమేష్ పాల్గొన్నారు.

**దేనవకొండ మేజర్ న్యూస్:** నందమూరి తారకరామారావు వ్యక్తిలా కాకుండా ఓ శక్తిలా కనిపించాడని రాష్ట్ర వాల్మీకీ ఛైర్మన్ క పుత్రాళ్ల బొజ్జమ్మ అన్నారు.ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్‌తో కలిసి దేవనకొండలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు, మల్లయ్య, రామారావు నాయుడు,మల్లికార్జున గౌడ్, బండ్లయ్య, ఉచ్చీరప్ప,ఆకుల వీరేశ్,, మల్లికార్జున, గోవిందు గౌడ్,వెలమకూరు భాస్కర్,నాగరాజు గౌడ్, రాజగోపాల్ గౌడ్,కాకర్ల శాంతి కుమార్,బాలకృష్ణ,శాంతకుమార్ ు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో తెదేపా నాయకులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నందమూరి తారక రామారావు పాలన రామాయణంలో రామరాజు పాలన గుర్తు చేస్తుందని ఆస్పరి మండల టీడీపీ కన్వీనర్ గోవిందప్ప, మాజీ ఎంపిపి కృష్ణయాదవ్‌లు పేర్కొన్నారు. తెలుగు జాతి ముద్దు బిడ్డ ఎన్టీఆర్ 30వ వర్థంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆస్పరి మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, సొసైటీ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, రంగారెడ్డి తెలుగు యువత అధ్యక్షుడు రఘు యాదవ్, తెలుగు యువత నాయకులు రాజ్ కుమార్ ప్రకాష్, మహానంది, గోపాల్, శేశిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆశ్రమంలోని వృద్ధులకు స్వీట్లు పంపిణీ**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జమ్మినగర్ తాండాలో చైతన్య కళాభారతి సంస్థ నంద్యాల వారు నిర్వహిస్తున్న ఆశ్రయ వృద్ధాశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు స్వీట్లు, అరటి పండ్లతో పాటు భోజన సదుపాయాలను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రసూల్, మైనార్టీ నాయకులు ఖలీల్, మండల కార్యదర్శి అమీర్ హంజా, తదితరులు పాల్గొని కల్పించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ వీరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, శ్రీనివాస్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహయ్య సేవలు చిరస్మరణీయం

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాణంలో తెలకపల్లి టి నరసింహయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్‌కుమార్ అన్నారు. ఆదివారం నంద్యాలలో నరసింహయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యాలయంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ నరసింహయ్యకు ఉద్యమ నిర్మాణంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. 1964 తరువాత పార్టీకి క్లిష్ట పరిస్థితులు ఎదురైన సమయంలో జిల్లా అంతటా తిరిగి పార్టీని పునర్నిర్మించారన్నారు. రైతు, విద్యార్థి, యువజన సంఘాల నిర్మాణంలో నరసింహయ్య సేవలు అపూర్వమన్నారు. పేద, అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలను ఆయన నిరంతంరం పోరాడారన్నారు. ఆయన చూపిన మార్గంలో ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నార. సిపిఎం సీనియర్ నాయకుడు తోట మద్దులు మాట్లాడుతూ నరసింహయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై ఆయనకు లోతైన అవగాహన ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వ నిబద్ధత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పేద ప్రజలను ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాల హృదయానికి నిదర్శనమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రీలిఫ్ ఫండ్ ద్వారా 39మంది లబ్ధిదారులకు రూ.23లక్షల చెక్కులన మంత్రి ఫరూక్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అనారోగ్యాలు మరియు ప్రమాదాల కాం ణంగా పేద కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిచడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు, తులసీరెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ హరిబాబు, సలీం, డాక్టర్ రవికృష్ణ, దస్తగిరి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని ఆరోపణలొచ్చినా పేదల సేవ ఆగదు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గంలో కొనసాగుతున్న తన సేవా కార్యక్రమాలు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు వచ్చినా ఎప్పటికీ ఆగవని నంద్యాల వాసి వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్ స్పష్టం చేశారు. పేదల కడపు నింపడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మూడు నెలలుగా పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేవలం ఒక్క రూపాయికే రెండు పుల్కాలు, కర్రీ, జొన్న రొటె, పప్పు, వెజిటేబుల్ పలావ్, కర్రీ అందిస్తూ నిరంతర సేవలు కొసాగిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఎంత భారమైనప్పటికి ప్రజల చల్లని దీవెనలతో కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. రైతులు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, నిరుద్యోగ విద్యార్థులు, విద్యార్థినీలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ వారికి ఆత్మస్థైర్యం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న సేవా కౌంటర్‌తో పాటు పేదలు, మధ్యతరగతి ప్రజలను దృష్టితో ఉంచుకొని త్వరలో మరో కౌంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కొంత మంది నిరాధారంగా తనపై చేస్తున్న ఆరోపణలు బాధ కలిగిస్తున్నప్పటికి, తన ఊపిరి ఉన్నంత వరకు ఏ సేవా కార్యక్రమాన్ని కూడా ఆపబోమని, ఇది మనస్సాక్షిగా, భగవంతుని సాక్షిగా నంద్యాల ప్రజలకు ఇస్తున్న హామీ అని ఆయన తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, సహాయసహకారాలు ఇలాగే కొనసాగించాలని కోరారు.



గోళ్ళ రాజేష్

సూర్య
www.suryaa.com
సోమవారం 19 జనవరి 2026

## మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలి

**:- కమీషనర్ విశ్వనాథ్**



మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, మొండి బకాయిదారులపై ఇకపై కఠినంగా వ్యవహరించాలని, ఇప్పటివరకు ఇచ్చిన గడువులు, ఉదాసీనత వైఖరి ఇక చాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులకు స్పష్టం చేశారు. ఆదివారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా ముందుకు సాగాలంటే నిధుల లభ్యత కీలకమని, అందుకు మొండి బకాయిల వసూళ్లు తప్పనిసరిగా జరగాలని కమీషనర్ స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అగ్ర మొండి బకాయిదారుల జాబితా సిద్ధం చేసి వారి ఆస్తుల సీజ్, జప్తుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రత్యేకంగా మూడు బృందాలు ఏర్పాటు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్‌ఓ జునైద్ ఒక బృందంగా, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓ స్వర్ణలత మరో బృందంగా, కార్యదర్శి నాగరాజు, ఆర్‌ఓ వాజీద్‌లు ఇంకో బృందంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ఎస్‌ఈ రమణమూర్తి, రెవెన్యూ అధికారులు జునైద్, వాజీద్, ఎంహెచ్‌ఓ నాగ ప్రసాద్, పట్టణ ప్రణాళిక అధికారి బాష, మంజూర్ బాష, ఆర్‌ఐలు, ఏఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రసంశాపత్రం అందుకున్న రామాంజీ



ప్రసంశపత్రాన్ని అందుకుంటున్న రామాంజీ

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి,విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారాకరామారావు వర్ధంతి సందర్బంగా ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన హొళగుండ టీడీపీ సీనియర్ నాయకుడు బాడిగ రామాంజీని అభినందిస్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రసంశపత్రాన్ని అందించారు.స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రసంశం పత్రాన్ని అందుకున్నందుకు బాడిగ రామాంజీ సంతోష పడుతూ ఈ సందర్బంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఆదేవిధంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఎంతో కాలం నుండి ఎదుర్కోంటున్న తమ కాలనిలో విద్యుత్ తీగల సమస్యను ముఖ్యమంత్రికి వివరించారు.శ్రద్దగా విన్న ముఖ్యమంత్రి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని రామాంజీ తెలిపారు.ఆయనతో పాటు పలువురు నాయకులు కూడా వర్దంతి సందర్బంగా రక్తదానం చేసి ప్రసంశపత్రాన్ని అందుకున్నారు.

## కొలనుభారతిలో ఏర్పాట్లు పరిశీలన

**- ఈనెల 23న శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో వైభవంగా వసంత పంచమి వేడుకలు**

**శ్రీశైలంలమేజర్ న్యూస్:** శ్రీశైల దేవస్థాన దత్తత దేవాలయమైన కొలనుభారతి క్షేత్రంలోని సరస్వతి ఆలయంలో ఈ నెల 23వ తేదీన వసంత పంచమి మహోత్సవం అత్యంత వైభవంగా జరుగనున్నది.ఈ నెల 10వ తేదీన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య ఆధ్వర్యములో కొలనుభారతిలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,ఆర్.డి.ఓ. నాగజ్యోతి,జిల్లా దేవదాయశాఖ అధికారి మోహన్,తహశీల్దార్ ఉమారాణి,గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్,విద్యుత్ శాఖ ఏడి రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.సదరు సమావేశంలో తీసుకున్న అన్ని నిర్ణయాల మేరకు కొలనుభారతిలో ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీశైలం దేవస్థానం పలువరు అధికారులు,వైదిక సిబ్బంది ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పరిశీలనలో అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు వై. విజయకుమార స్వామి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి,సహాయ కార్యనిర్వహణాధికారి,వసంత పంచమి మహోత్సవ ప్రత్యేక అధికారి యం.ఫణిధర ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ( ఐ /సి) సుబ్బారెడ్డి,అమ్మవారి అర్చకులు పవన్‌కుమార్‌శర్మ,సహాయ ఇంజనీర్లు,సహాయ స్థపతి,ఉద్యానవన అధికారి లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంతపంచమి రోజున సరస్వతీ అమ్మవారికి జరిపించాల్సిన ఆయా పూజాదికాలు,నివేదనలు, సామూహిక అక్షరభ్యాసాలు గురించి మొదలైనవాటి వైదిక సిబ్బంది చర్చించారు.తరువాత భక్తులకు దర్శనం క్యూలైన్ల ఏర్పాటు,సామూహిక అక్షరభ్యాసార నిర్వహణ ఏర్పాట్లు,ఉత్సవం రోజున పుష్పాలంకరణ, మంచినీటి సదుపాయం,అన్నప్రసాద వితరణ, వాహనాల పార్కింగు ఏర్పాట్లు, సూచికబోర్డుల ఏర్పాటు, శౌచాలయాల ఏర్పాటు మొదలైన ఏర్పాట్ల గురించి అధికారులు పరిశీలించారు. కాగాకొలనుభారతీదేవి ఆలయం రాష్ట్రంలోని ఏకైక సరస్వతీదేవి ఆలయంగా ప్రసిద్ధమైంది.



## ఆదోనిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



నివాళులర్పిస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆదోని పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఉమాపతి నాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో తెలుగువారి సత్తా ఘనంగా చాటిన రాజకీయ యోధుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రతి తెలుగువాడు యుగం ఉన్నంతవరకు యుగపురుషుడు ఎన్టీఆర్ ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు రాష్ట్రాలలో నీతివంతమైన రాజకీయాలు నడిపిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ ఒక్కరే చరిత్రలో నిలిచారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా.. ఈ నెల 23వ తేదీన నిర్మల్ టాకీసు వద్ద మెగారక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఉమా పతి నాయుడు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ నాయకులకు, కార్యకర్తల కు, నందమూరి అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు.ఆయన స్థానిక ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టీడీపీ సీనియర్ నాయకులురామస్వామి, రంగస్వామి నాయుడు, టీడీపీ పట్టణ అధ్య క్షుడు తిమ్మప్ప,మండల అధ్యక్షులు శివప్ప, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ ఆచారి, వీరేష్‌తదితరులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్గధామం.. ఇక పూలవనం

- **నంద్యాల నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో పచ్చదనం**
- **సేవా పథంలో స్వర్గధామం.. 6 వేల మొక్కలతో హరిత హారం**
- **అంతిమ యాత్రలోనూ ఆహ్లాదం..స్వర్గధామంలో 500 మొక్కలు నాటిన ఐఎంఏ నేతలు.**



పూల మొక్కలతో స్వర్గధామం స్మశాన వాటిక నిర్వాహకులు

**నంద్యాలటౌన్,మేజర్ న్యూస్:** అంతిమ యాత్ర జరిగే స్మశాన వాటికను ఆహ్లాదకరమైన నందనవనంగా తీర్చిదిద్దేందుకు నంద్యాల నవనిర్మాణ సమితి శ్రీకారం చుట్టింది. స్థానిక పీవీ నగర్ సమీపంలోని 'స్వర్గధామం' స్మశాన వాటికలో ఆదివారం నంద్యాల ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) సహకారంతో పూల మొక్కలు నాటేకార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు, నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ.. స్వర్గధామాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంలో భాగంగా నేడు 500 పూల మొక్కలను నాటినట్లు తెలిపారు. దీంతో కలిపి మొత్తం 6 వేల మొక్కలతో ఈ ప్రాంగణం నందనవనంలా రూపుదిద్దుకుంటోందని హర్షంవ్యక్తంచేశారు. కేవలం అంత్యక్రియలకే పరిమితం కాకుండా, చుట్టుపక్కల 15 కిలోమీటర్ల మేర వైకుంఠ రథాలు, ఫ్రీజర్ బాక్సుల సదుపాయం కల్పిస్తున్నామని వివరించారు.పీవీ నగర్ వాసుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా శుద్ధ జలాన్ని అందిస్తున్నామని, స్వర్గధామం చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం నుంచి రెండుసార్లు 'స్వచ్ఛ భారత్' అవార్డులు లభించాయని నిర్వాహకులు గుర్తు చేశారు. ఐఎంఏ ప్రతినిధులు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక సేవలో స్వర్గధామం ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గెలివి రామకృష్ణ, శేషబాబు, కశెట్టి కృష్ణమూర్తి, రావినూతల దుర్గాప్రసాద్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్లు సహదేవుడు, సుధాకర్, రవీంద్ర, దిలీప్, దేవరశెట్టి శ్రీనివాసులు, వసుంధరా దేవి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సాక్షిగా బయటపడ్డ తమ్ముళ్ల మధ్య విభేదాలు

**-ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపిలో వర్గ విబేధాలు..?**
**-ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన ఇరువర్గాలు**
**-అయోమయంలో టిడిపి కార్యకర్తలు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**రాష్ట్ర మాజీముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పెద్దకడుబూరు మండలంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మధ్య తీవ్రవర్గవిభేధాలు మొదలయ్యాయి. దీంతోవివిధగ్రామాలనుండివచ్చిన పలువురు టిడిపి కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతానికి గురయ్యారు. ముందుగా రాష్ట్ర టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి.తన అనుచరులతో తన స్వగృహం నుండి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఎన్టీఆర్ జిందాబాద్. ఎన్టీఆర్ అమర హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగేంపుగా వెళ్ళి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకుని అక్కడ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రం పటానికి నరవరమాకాంత రెడ్డి కోస్గి వ్యవసాయా మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బోగ్గుల తిక్కన్న. మండల టిడిపి నాయకుడు డి. మల్లికార్జున. సోసైటి అధ్యక్షులు మీసేవా ఆంజనేయులు వీరేష్ గౌడ్. ఈడిగ సత్యన్న గౌడ్.హనుమాపురం ఈరన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే మండల టిడిపి కన్వీనర్ బసలదొడ్డి మల్లికార్జున ఉపాధ్యక్షులు నల్లమలవిజయ్ కుమార్. దశరథరాముడు. నాగమ్మ గారి హనుమంత రెడ్డి. కంపాడు మునెప్ప. హెచ్. మురువణీ సంటోడు జాలవాడీ గ్రామానికి చెందిన ఎంకన్నతో పాటు మరికొందరు కలసి మరోక వర్గంగా ఏర్పడి ఆదోని ప్రధాన రోడ్డు ప్రక్కన స్థానిక ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు ర్పించారు. ఈసంద ర్భంగా ఇరువర్గాలకు చెందిన నాయకులు నరవరమాకాంత రెడ్డి. మండల టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున. విజయ కుమార్. కోస్గి వ్యవసాయా మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బోగ్గుల తిక్కన్న లు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లాపని చేయాలని నరవరమాకాంత రెడ్డి పిలుపు నిచ్చారు. అధేవిధంగా ఎన్టీఆర్ నిరుపేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో వీరేష్ గౌడ్. బసలదొడ్డి ఈరన్న. బోగ్గుల నరసన్న. తలారి అంజి. హనుమాపురం ఈరన్న. మొత్రు రామాంజి నేయులు. హనుమంత రెడ్డి. రాఘవరెడ్డి. హజ్రత్ వలి. కల్లుకుంట తాయన్న. అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితులు అరెస్టు



నిందితులను చూపుతున్న సిఐ విక్రమ సింహ

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల రోజులుగా పార్కింగ్ చేసిన వాహనాలలో బ్యాటరీల దొంగతనాలకు పాల్ప డుతున్న ఇద్దరు నింధితు లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ విక్రమసింహ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్, ఉద్యోగ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్‌టిఆర్‌బిల్డింగ్స్ తదితరప్రాంతాల్లో పార్కింగ్‌చేసిఉంచిన ఆటోలు, ట్రాక్టర్లు, జెసిబిలు, బోర్‌వెల్ వాహనాలకు అమర్చిన బ్యాటరీలను దొంగతనం చేయడంతో స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయన్నారు. ఈ కేసుల దర్యాప్తులో భాగంగా సిసి టీవి ఫుటేజ్‌లను పరిశీలించితర్వాత వాటిఆధారంగా ఎస్‌ఐగోపీనాథ్, ఎస్ఐ శరత్ కుమార్, క్రైమ్‌పార్టీ మురళీ, సుబ్బారాయుడు, జీనస్‌ల సహాయంతో కర్నూలు పట్టణంలోని చెంచు నగర్‌కు చెందిన సుధా కర్, మహేంద్రలు బ్యాటరీలు దొంగలించినట్లుగా తెలిసిందన్నారు. వారిని గుత్తి పెట్రోల్ బంకు వద్ద అరెస్టు చేసి విచారించగా సుమారు 11బ్యాటరీలను దొంగలించినట్లు ఒప్పుకున్నారన్నారు.సదరు బ్యాటరీలను అమ్ముకోవడానికి వారి ఇంటి వెనకాల ఉన్న షెడ్‌లో దాచి ఉంచామని చెప్పగా వాటిని వారి సమక్షంలో సీజ్ చేయడం జరి గిందన్నారు. వీటి విలువ సుమారు రూ. 1లక్ష50వేలు ఉంటుందని సిఐ తెలిపారు.